డుపని యింకోటీనా అని స్టూడెంట్సు రోలో నుంచి కేకలు వినిపించేయి. అల్లరెక్కువయింది. స్టేజిమీద కెళ్లి పడ్డారు. మెత్తగాలన్ని పంపిచారు సమాజం వారిని. అపాట్ని భత్తాలునాసొచ్చి కుండలు డింకీలు కొట్టేయి సమాజానికి. హోటలికి వెడదామంటే, తన్నిడ్చినా ఒమాడిదగ్గరా పైసాలేదు. యేంచేద్దామురా భగవంతుడా అనుకున్నారు. ముసిసి పార్టీవారు లడాయించారు పన్నుకి, పిలకా ఆయన వుంగరం, చేవలక రాబీగారి దుద్దులు, వెర్రివెంకయ్యగారి రిస్టువాచీ తాకట్టుపెట్టి, పన్ను చెల్లించి, యింత పిండాకుడు తిని ప్రాణాలతో యింటికి జేరుకున్నారు. అయ్యా! యిదండీ! నాటకం కంపెనీ ముచ్చట్లు! యీహాడావిడిలో యెట్లో యువతులపడి జేరుకున్నాం మాసొసైటీబసకి.

---

# చేతులో యువతులుంటే…?

పి. వి. సత్యన్నారాయణమూర్తి రాజు.

అక్కడికీ మొత్తుకున్నాడు మానాన్న "హాస్టలులో ప్రవేశించొద్దు, వార్డు (వార్డను లెండి) గుమాస్తా లాలోచి అయి డబ్బు కూడబెట్టుకుని కుర్రాళ్ల నెత్తినేసి రుద్దుతారు. అందుచేత యితర హోటలులో హాస్టలులో కంటె చవగ్గావుంటుంది. కిత్రంయేడు చూచావా. సుబ్బయ్యగారికొడుకు స్నేహితుడెవడో చుట్టకాలుస్తూ హాస్టలులో కొన్ని సుబ్బయ్యగారి కొడుక్కి అయిదురూపాయిలు జుల్మానా వేశారు. నానాగొడవగానూ వుంటుంది" అని

ఈనుసలి ముండాకొడుకు ధనలోభత్వం చేత నలాగే యెడుస్తాడు అని తలపిసుకొద్దీ ఇంటరు ప్యాస్ అవగానే హాస్టలులో ప్రవేశించాను.

మొదటి సంవత్సరం బాగానే గడిచింది.

రెండో సంవత్సరం మొదటి రోజుల్లో హాస్టలుగుమాస్తా కుదరలేదు. అందుచేత నాలుగురోజుల కొకళ్లవంతున బజారికి పోయి కావలసిన కూరలు వగైరాలు తెచ్చేవాళ్లం. ఒకరోజున నేను బజారికిపోయి కొన్నిసరుకులు కొని వాటితోబాటు పదివీశెల పదలం నెయ్యి కూడా తెచ్చాను. బజారినుంచి వచ్చేసరికి వార్డనుగారు లేకపోవడంవల్ల సామానంతా వార్డనుగారింట్లో పెట్టి ఆయనొచ్చాక స్టాక్ రూమ్ లోనికి ట్రాన్సఫను చేస్తున్నా.

ఎందుచేతనోగాని నేతిడబ్బా తేలికగా కనిపించింది. తక్షణం ఆడబ్బా పక్కనున్న కిరాణా దుకాణంమీద తూనికవేయిస్తే డబ్బాతోసహా యెనిమిదివీశెల మూడేబులా లుంది. డబ్బావట్టించుకుని హాస్టలులోకొచ్చి సుందరం గదిదగ్గర నిలువబడి "ఒరేయి సుందరం వార్డనుమూడు వీశెల నెయ్యి కొట్టేశాడురా. ఇలా యెంతకాలం నుంచి చేస్తున్నాడో" అన్నా. వార్డను సుందరం గదిలోనే వీపు నాపై పుతిప్పి నిలబడ్డంచేత వార్డనుని చూడలేక పోయాను.

"ఎంత బీదవాళ్లైన మాకుకూడా కొంచెం డిగ్నిటీ స్టేటస్ అనేవి వున్నాయోయి కిష్టారావు. నంటబాహ్మసినన్నట్టు అంత తొంద

రగా మాటలు వినరదు."

"మాటలు వినరటం యేమిటండి. మీాయింట్లో పెట్టిన డబ్బాలో నెయ్యి యెలామాయమవుతుందండి.

"అయితే వంటబ్రాహ్మలొచ్చి కొంచెం తీసుకో కూడదూ."

"వంటబ్రాహ్మల దగ్గరకి నడువండి"

మేమిద్దరం కలిసి వంటబ్రాహ్మల్ని దరియాప్తుచెయ్యగా వాళ్లు తియ్యలేదన్నారు. వార్డనుగారు నీళ్లునములుతున్నారు." సరే మాయింట్లో ఆడాళ్లు పొరపాటున తీశారేమో కనుక్కుంటానులేవోయి"

"అబ్బే అలాక్కాదు. సంగతేదో యీ క్షణంలో తేలాలి. వార్డనుగా రింటికెళ్లాం. వార్డనుగారు గుమ్మంలో నిలబడి " ఒసేయి డబ్బాలో నెయ్యి తీశావా" అన్నారు.

"అబ్బే నేమెరుగను"

"నాన్నా యిందాకా అమ్మ నీల్లుపోసుకుంటూంటే నన్ను గిన్ని తెమ్మని డబ్బాలో నెయ్యందులో పోచావుకాదు నాన్నా. మర్చిపోయావా?" అన్నాడు వార్డనుగారి మూడేళ్ల కొడుకు.

"ఇదేనుఅండి మాష్టారు,మీా డిగ్నిటీస్టేటస్ వగైరాలు. మీాకిచ్చే నూటడెబ్బై కాక యిల్లిచ్చి వార్డనుజీతం యెక్స్‌ట్రాగా యిస్తున్నారే. అటువంటప్పుడు మాడబ్బు యింకారహస్యంగా కూడాతినడం ధర్మంగా వుండండి రేపటినించి స్టాక్ రూమ్ తాళంచెవి మా సెక్రిటరీ చేతికివ్వండి" అని నేను వెళ్లిపోయాను.

సెలక్షన్ యెగ్జామినేషన్సు అయిపోయాయి. వార్డనుగారు మాకో లెక్చరర్. ఆయన పేపరులో మార్కులు 12% వచ్చాయి. ఆ సబ్జెక్టంత లెంటి. ఎవరికీమార్కులు రావందులో. అందరి పేర్లు చదివి పేపర్లు రిటర్ను చేస్తున్నారు లెక్చరరుగారు. మార్కులు మాత్రం చదవటంలేదు. నాపేపరు తీసి నామార్కులు కూడా చదివాడు పైగా రిమార్కులు మొదలెట్టాడు.

"ఏమిటోయి యింత తక్కువొచ్చాయి నువ్వెలా ప్యాస్ అవుతావు?"

"ఇతర సబ్జెక్ట్సులో కలుస్తాయి లెండి"

"అయితే నీకీ సబ్జక్టు మొదుచేత రాలేదు. నువ్వొక డన్సు లాగున్నావే"

"అముక్కన వలసింది నన్నుకాదు. ఒక మోటారుకారు నడుస్తూ గోడకి గుద్దేశిందంటే అది వరితప్పా? కారుదా? డ్రయివరుదా?"

లెక్చరరు గారది గ్రహించారు." అయితే నీకు నేను చెప్పటంలో లోపం వుందంటావా యేమిటి."

"నిస్సందేహంగాను"

"మిగిలిన వాళ్ళెలా ప్యాసయ్యారు"

"వాళ్ళకి సహజంగా తెలివితేటలున్నాయి. పైగా 50% ఆఫ్ దిక్లాస్ యీ సబ్జెక్టులో ఫేల్ అయ్యారు"

ఇంతలో పీరియడ్ అయిపోయింది. లెక్చరరు గారు క్లాసులోంచి వెళ్లిపోయారు.

క్రిస్టమస్ శెలవలిచ్చినా సెలక్షను ఎగ్జామినేషన్సు చెప్పలేదు. అందుచేత యూనివర్సిటీ వారికి మంత్రివుప్పం చదివించటానికి మరొకపది రోజులు మాక్లాసువాళ్లంతా వుండి పోవలసొచ్చింది, ప్రాణం విసిగి పోతోంది రోజూ చాలా డబ్బు వేస్టయి పోతోంది. వార్డను వ్యాళ్ళోలేక పోవటంవల్ల హాస్టలులో స్వేచ్ఛమెక్కువైంది. రోజుకి నాకిద్దరు గెస్టులు వాళ్ళతోటి సినిమాకు పోవటం. ఇలా ఖర్చవుతోంది డబ్బు.

ఒక రోజుదయాన్నే కాఫీక్లబ్బులంకరించాను. నేనుచూడకుండానే మాక్లాసుమేట్ విమలొచ్చి నాపక్కనే కూర్చుంది ఆవిడకూడా కాలేజి తాలూకు గరల్సు హాస్టల్‌లో వుంది.

"ఏమండీ యెప్పుడు ఎనౌన్సు చేస్తారండీ రిజల్టుసు" అంది నవ్వుతూను. జూనియరు క్లాసులోవున్న యేడాదీకాని, ఆరోజువరకు గాని ఆఅమ్మాయి క్లాసులో తలెత్తి చూడటంగాని, యువతలకొచ్చి యితర మొగాడితో మాట్లాడటంగాని మేంయెవళ్ళం చూడలేదు. అందుచేత నాకావిడలామాట్లాడినప్పుడు కొంచెం ఆశ్చర్యం వేసింది."

"ఏమో నాకూ తెలియదండీ" అన్నా.

అబ్బ చాలా టీడియస్ గా వుందండీ. మా సిస్టర్-మేట్సు అంతవెళ్ళిపోయారు. నేను సింగిల్ గా వుండటంచేత చాలా కష్టంగా వుందండీ. బహుశా మీరు టీడియస్సుఫీల్ అవరు. మీ ఫ్రెండ్సు చాలామందున్నారు"

"ఫీల్ అవకేమండీ. తోటివాళ్ళంతా వెళ్ళిపోయారని చాలకష్టంగా వుంది. నాకుకూడా యింటి దగ్గర అర్జంటు ఆఫరుసు వున్నాయి పైగా మా సిస్టర్‌కి డెలివరి టైము."

ఆరోజు బిల్లు నేనే చెల్లించాను. ఇలా కాఫీ హాటలులో రెండు మూడు రోజులు వరుసగా రెండుపూట్లా విమలా నేనే కలుసుకునేవాళ్ళం. ఒకరోజున విమల నాతోటంది "బ్రదర్ నాకొక చిన్న వుపకారం చెయ్యాలి"

"అయ్యో దానికేముటండీ, నాకు చేతనైన సహాయం చేస్తాను"

"ఈరోజు నా బర్త్-డే. మావూళ్ళోవుంటే నలుగురు ఫ్రెండ్సుతోటి పార్టీ చేసుకునేదాన్ని. ఈ పరీక్షలుగొడవచేత యీసంవత్సరం యిక్కడుండి పోవలసొచ్చింది. దయుంచి నారూముకి సాయంకాలమొస్తారిరండి. చీకటిపడకుండా వెళ్లొచ్చు"

"చీకటిపడితేమాత్రం తగాదాయేమిటి వార్డను మేట్రిన్ వూళ్లోలేనప్పుడ గకుని" అలాగేలెండి" అన్నా.

"ఐ హోప్ యు డోంట్ థింక్ అదర్ వైజ్ బ్రదర్" అంది నవ్వుతూను నేనుకూడా వకనవ్వు నవ్వాను.

బర్త్-డే ప్రెజెంటు కింద ఒక టాయిలెట్ సెట్ కొని అదితీసుకుని విమల గదిలోనికెళ్లాను. విమల ఒక కరాచీసిల్కు చీరకట్టుకుని, మెడలో ఒకగొలుసు వేసుకుని బ్రోచీపెట్టి చీరపైనే వేసుకుంది. నన్నుచూడగానే నవ్వుతూ "వెల్‌కమ్ ఐ ఫీల్ అఫుల్లీ థాంక్‌ఫుల్ టు యు" నేను తెచ్చిన ముడుపు చేతికందిచ్చి థాంక్సు పుచ్చుకుని ఓకకుర్చీలో కూర్చున్నా. విమలకూడా యింకో కుర్చీలో కూర్చుంది. ఇద్దరం కొంచెంసేపు లోకాభిరామాయణం మాట్లాడుకున్న తరువాత ఫలహారం, కూల్ డ్రింక్సు పుచ్చుకున్నాం. సిగరెట్టుకేసు తీసుకొచ్చి నాదగ్గర పెట్టింది. నేనొకటితీసి అంటించాను. విమలకూడా అపనే చేసింది.

"బ్రదర్ ఇప్పుడే ఫైవు మినిట్సు లోవస్తాను కొంచెం ఎక్సూజ్ చెయ్యాలి" అని బయటికి పోయింది విమల.

నేను దర్జాగా సిగరెట్టుకాలుస్తూ కుర్చీలో కూర్చున్నాను. ఇంతట్లో వార్డను ప్రత్యక్షమయ్యాడు. ఇహ నేంకావాలి? ఆయన పర్మిషన్ లేనిదే గరల్సు హాస్టల్ ప్రవేశించాను. పైగా ఆయన చూస్తూండగా సిగరెట్టు కాలుస్తున్నాను.

"ఇప్పుడు దీనికేం సమాధానం చెపుతావో చూస్తాను. నువ్వు నా పెరిమిషన్ లేనిదే యీ హాస్టల్ లోకొచ్చావు. సిగరెట్టుకూడా కాలుస్తున్నావు. ప్రిన్సిపల్‌కి రిపోర్టు చేస్తానుండు" అని

తిన్నగా ప్రిన్సిపలుగారింటికెళ్లి ఆయనతోటి సంగతంతా చెప్పాడు.

మర్నాడు ప్రిన్సిపాలుగారి దగ్గర నా కేసు విచారణ. ఎలా డిఫెండు చేసుకుందామన్నా వీలులేదు. నేను చేసినవన్ని రూల్సుకి వ్యతిరేకంగానే. అందుచేత క్షమించమని ప్రిన్సిపాలుగారిని బ్రతిమాలాను. ప్రథమ తప్పితంక దాఅని ఆయన నాకు అయిదురూపాయిలు జుల్మానా వేసి హాస్టలు విడిచి పొమ్మన్నారు. కాలేజి రీఓపెన్ అయ్యాక యీసంగతి నాలుగుక్లాసుల్లోకి నోటీసు ద్వారా తెలియబర్చారు. వార్డనుగారు నామీద యీవిధంగా పగతీర్చుకున్నారనుకుంటూండగా సుందరం నాగదిదగ్గరకొచ్చి "అబ్బాయి జరిగిన సంగతేమిటాని" అన్నాడు.

ఆదినుంచి అంతందాకా కథంతా చెప్పాను. సుందరం ముక్కుమీద వేలేసుకుని "ఒరేయి ఆవిమల యెవరో తెలుసునా ?"

"తెలియదు"

"వార్డను మేనకోడలు"

(వార్డనులకు క్షమాపణతో)

---

కొండేపూడి సుబ్బారావు, రాజమండ్రి.

వజ్రపుతునుకలు.

నాపేరు కృష్ణమూర్తోయ్ !

అయితే ప్రస్తుతం మన కెంతమంది గోపికలు?

మేష్టరు:—చదవ్వేమిరా చవట సన్యాసీ"

కుఱ్ఱాడు "నాపేరు సార్థకం చేసుకుంటున్నానండి! "

ఫ్రెంచివాళ్ల పని యానాంలో బాగుందోయ్!

అవును, ఉద్యోగస్థుల పిల్లల పెళ్ళిళ్ళుకూడ జరుపుతున్నారనేనా ?

ముని మాణిక్యంగారి కాంతం ఏమంటోందోయ్ !

అస్తమానం తనమీదే కథలు వ్రాయమంటోంది !

జనస్వామి కోదండ రామశాస్త్రి. బి. ఎ.

కొల్లూరు.

తమాషాలు.

ఉపాధ్యాయుడు—పాఠం బుఱ్ఱకెక్కిందిరా?

విద్యార్థి—ఇంకా తోకపట్టలేదండి.

ఉపాధ్యాయుడు—తోకేమిటా?

విద్యార్థి—ఆపుపాఠంలో అంతాఎక్కింది గాని తోకపట్టలా

ఒక మనుష్యుడు—ఒన్సమోర్

నటకుడు—నో మోర్

ఒక మనుష్యుడు—షటప్ యువర్ మౌత్

నటకుడు—డోంట్ స్పీక్

చెల్లూరి వీరభద్రరావు.

సిడజవోలు.

సుబ్బమ్మ:—మీఅబ్బాయినిచూసి మాఆయనేఅను కొంటానమ్మా, అచ్చు ఇద్దరూఒలాగేవుంటారు."

వెంకమ్మ:—కొంపతీసి పనిమాత్రం.........

మేష్టారు—(పాఠం చెపుతూ) ".......తెరుచు పండితుడి కొడుకు శుంఠవుతాడు........"

ఒక కుర్రవాడు— "మేష్టారూ మీనాన్నగారు గొప్ప పండితుడని చాలాసార్లు చెప్పారు కాదూ."

మహాంకాళి శ్రీరామమూర్తి.

నవ్వతాలు.

శాస్త్రి:—శర్మా, మన కలక్టరుగారి పిల్లకింకా పెళ్లి స్థిరంకాలేదు ?

శర్మ:—కల్యాణ తారరా వొద్దటోయి ?